వసుంధర

# సుఖ జీవితం

తమిళమూలం "మాళిగైవాసం"
ఎం.వి. వెంకట్రాం

తెలుగు అనువాదం
శివరాజన్



అద్దంలో నా రూపాన్ని చూసుకుని కంగారుపడ్డాను. ఇటువంటి మానసిక క్షోభతో ఇంకా కొంతకాలం బ్రతకాల్సి వస్తే, నా శరీరాన్ని అందాన్నీ మృత్యువుకు అర్పించక తప్పదు.

ఆరునెలల క్రితం నేనూ నా 'వారు' కలిసి తీసుకున్న ఫోటోను కళ్ళార్పకుండా చూశాను. అప్పట్లో నా అందం కనుల పండుగ్గా ఎంత బావుండేది!

అప్పుడు—అంటే ఆరుమాసాల క్రితం—నేను ఒక వూహాప్రపంచంలో జీవించాను. నా అందాన్ని గురించి నాకెంతో గర్వం వుండేది.

ఎర్రగులాబి పువ్వులాంటి నా మేనులో, యౌవ్వనాన్ని ఒలికించే పల్చటి 'పూనా' చీరను కట్టుకుని, మోకాళ్ళ వరకూ వున్న వాల్జడతో, సొంపుగా నేను బజారువెంట నడుస్తూవుంటే, యువకుల 'పటాలం' దిగ్భ్రాంతి చెంది కళ్ళార్పకుండా నన్నే చూసేవారు! అది నాకొక తృప్తి నిచ్చేది!

నేనాశించివుంటే—నా చిటికెనువేలుని కదిలించివుంటే వేలకొద్దీ యువకులు నా కాళ్ళవద్దకు వచ్చిపడేవారు! నా 'ఒక్క చిరునవ్వుకు' ఎంతోమంది యువకులు తమ ప్రాణాల్ని త్యాగం చెయ్యడానికి సిద్ధమయ్యేవారే! కాని నేను సగర్వంగా లోకాన్ని చూసి నవ్వాను! మానవుడి మదిలో మంటలురేపి బాధపడ్డం చూస్తే నాకు సరదా!

నా తలిదండ్రులు నా పెళ్ళిప్రయత్నాల్లో నిమగ్నులయ్యారు! నాకూ పెళ్ళంటే అయిష్టంలేదు! మగువలకూ మగవాళ్ళకీ ఆ బంధం ఎంత అవసరమో నాకు తెలుసు! సరైన సమయంలో సరియైన కార్యము సక్రమంగా జరగాల్సిన అవసరాన్ని నేనూ గుర్తించేను. కాని అందుకోసం నా విలువైన అందాన్ని—దాని విలువ తెలియని వాడికో, కురూపికో దాసోహం చెయ్యడానికి నా మన—సంగీకరించలేదు!

నాకు తగినవాడితో, అతని అందం, బుద్ధి, శక్తి వీటితో నా సర్వస్వాన్నీ మిళితం చేసుకొని సుఖంగా బ్రతకాలని నా కోరిక! న్యాయమైన కోరికేగా?

నాయీ అభిప్రాయాన్ని నా తలిదండ్రులకు చెప్పాను. వాళ్ళిద్దరూ అంగీకరించారు. అమ్మా నాన్నకి నా మనోభావం బాగాతెలుసు! పైగా ఆయనకు కూడా నా 'అందం' విషయంలో కాస్త గర్వంకూడా వుండేది! కాబట్టి ఆయన నాకు తగ్గ వరుడికోసం అన్వేషణ మొదలెట్టారు!

నావద్దకు చాలామంది యువకుల ఫోటోలు వచ్చాయి! అప్సరసను తలదన్నే అందమైన అమ్మాయిని—సిరిసంపదల్తో తులకే ధనికుని ఏకైక పుత్రికను పెళ్ళి చేసుకోవాలన్న ఆశ ఎవరికి వుండదు? కాని ఆ ఫోటోల్లో ఒక్కటికూడా నాకు నచ్చలేదు!

నాకాశ్చర్యం వేసింది — యీ ఫోటోలు పంపిన దద్దమ్మలు తమ మొహాల్ని అద్దంలో ఎప్పుడూ చూసుకోలేదేమో?

చివరకు 'వారి' ఫోటో నావద్దకు వచ్చింది! దాన్ని చూడగానే—నా మనసును వారికి అర్పించేశాను! ఇంత అందమైన మగవాడుకూడా లోకంలో వుంటాడా అని ఆశ్చర్యపడ్డాను. రవీంద్రునిలా కేశాన్ని కత్తిరించుకుని, చాలా అందమైన దుస్తుల్లో గంభీరంగావున్న ఆయన రూపాన్ని చూసినకొద్దీ నా మనసు పులకరించింది! ఆ ఫోటోలోని రూపానికి నన్ను నేను అర్పించుకున్నాను.

ఆ రాత్రంతా ఆ ఫోటోని నా వొళ్ళో పెట్టుకున్నాను; మెలుకువ వచ్చినప్పుడల్లా దాన్ని ముద్దుపెట్టుకున్నాను. కాబోయే భర్త అందం నన్ను చలింపజేసింది!

నా 'బాధ'ను మా పెద్దలు అర్థంచేసుకున్నారు. తమ ఏకైక పుత్రిక బాగోగుల కోసం—ఆ ఫోటో స్వంతదార్లకు వ్రాసి నా పెళ్ళికి ఏర్పాట్లన్నీ చేశారు. 'వార్ని' చూసి వచ్చి మా నాన్నగారు తృప్తితో, 'సీలా! నువ్వు అదృష్టవంతురాలివి. అబ్బాయ్ చాలా అందంగా వున్నాడు; సాత్వికుడు! అట్టే చదువుకోలేదు కాని యోగ్యుడు, గొప్ప ఆస్తిపరుడు. తండ్రిలేడు. తల్లివున్నది. ఒట్టి అమాయకురాలు! నీకే లోటు రాదు', అన్నారు.

చివరకు పెళ్ళి జరిగింది! ధనవంతుల యింటి పెళ్ళంటే మాటలా? పెళ్ళి సందడిలో ఎట్లాగో వీలుచూసుకుని దొంగ చాటుగా 'వార్ని' చూశాను! నా మనసు పరవశంతో వురకలువేసింది. గిరిజాలజుట్టు! వెడల్పయిన మదురు, అందమయిన కళ్ళు,

శాలమైన ఛాతీ—నా మనసు కైపెక్కింది. నా ఆ దృశ్యాన్ని తలచుకుని మురిసి పోయాను.

పెళ్ళి హడావుడి అయిపోయిన తర్వాత నా హృదయంలో తన రూపసౌందర్యాన్ని ముద్రించి ఆయన వెళ్ళిపోయారు! ఊహలతో కొన్నిరోజులు గడిచిపోయినై!

ఎన్నో మధుర స్వప్నాలను హృదయంలో దాచుకొని అత్తవారింటికి బయలుదేరాను! 'వారి'తో ఎలా మాట్లాడాలో, ఎలా పరిచర్యలుచేసి తృప్తిపర్చాలో, ఆలోచిస్తూ వురడిపోయాను.

**అత్తవారింటిలో** కాలుపెట్టాను! ప్రప్రథమంగా అక్కడ నన్నాశ్చర్యపర్చిన విషయం—అత్తగారి స్వభావం! ఎన్నో కథల్లో చదివాను, ప్రాక్టికల్‌గా చూశాను కూడా—'అత్తగార్లు'చేసే రభసను గురించి! కాని మా అత్తగారు వొట్టి అమాయకురాలు! మా నాన్నగారు వెళ్ళిపోయిన తర్వాత ఆవిడ నన్ను పిలిచి బొంగురుపోయిన కంఠంతో, 'నీలా! జంబు చంటిపాపలాంటి వాడు! చాలా గారాబంగా పెంచాను. నా ఒక్కగాని ఒక్కకొడుకు! నాన్నగారు చిన్నతనంలోనే పోయారు. లౌకిక వ్యవహారాలేవీ వాడికి తెలియవు! నువ్వే ఆతణ్ణి జాగ్రత్తగా చూసుకోవాలి' అంది.

నేను మౌనం వహించాను. ఆవిడే మళ్ళీ అన్నది: 'నేనూ పెద్దదాన్నై పోయాను. ఆటేకాలం బ్రతకను! దిక్కులేని నా 'జంబు'ని నువ్వే చూస్కోవాలి!' ఆమె ఏడ్చింది.

ఆవిడ కంటతడి చూసి నాకు చిరాకు కలిగింది. 'ఈ పెద్దవాళ్ళంతా యింతే' అనుకున్నాను!

నా మనసులో కోర్కెలు చెలరేగాయి! అత్తగారు లేని సమయంచూసి వారితో మాట్లాడాలన్న ఆరాటం ఎక్కువైంది! అత్తగారి సమక్షంలో మావారితో మాట్లాడటానికి సిగ్గేసింది. వారుకూడా నాకు మల్లె సిగ్గుపడి వూరుకున్నారేమో ననుకున్నాను! నేను వంటగది దాటి బయటకు వచ్చేదాన్నికాను!

**మూడురోజుల తర్వాత** ఓ సాయంత్రం మా అత్తగారు గుడికి వెళ్ళినపుడు సిగ్గుతో ఆయన గదిలో అడుగుపెట్టాను.

'నీలా!' అన్నారాయన.

ఆయన కంఠాన్ని విన్న నాకు పిడుగు పడినట్లయింది! ఆయన కంఠం ఆడవాళ్ళకుమల్లె 'కీచు' మని ధ్వనించింది. అదీగాక ఆడదానిలా ఆయన నడక కూడా వొయ్యారం వొలకబోసింది!!

మనసును ఏదో వొకటి భారంగా నొక్కినట్టు అనిపించింది.

'నీలా...! అమ్మ గుడికెళ్ళింది! నాకు నీతో మాట్లాడాలని ఎంతో ఆశ! కాని అమ్మ వున్నపుడు సిగ్గేసింది. ఇలా రా' అన్నారాయన.

ఆయన కంఠం నాకు అసహ్యాన్ని కలిగించింది. బాధను అపుకుని ఆయన్ని చూడకుండా, ఆయన గదిని పరిశీలించాను.

ఆ గదిలో ఎన్నో ఫోటోలు వున్నాయి! కాని అన్నింటికన్నా 'ఆయన' పోలికలోవున్న ఒక స్త్రీ ఫోటో నన్నాకర్షించింది. ఒక



సే ఆ ఫోటో ఆయన తోబుట్టువు కాబోలు అనుకున్నాను. కాని ఆయన తోబుట్టువు ఎవ్వరూ లేరని మా నాన్న గారు ఖచ్చితంగా చెప్పారే!

'ఈ ఫోటో ఎవరిది? మీ చెల్లెలా?' అని అడిగాను!

ఆయన నవ్వారు! ఛీ! ఆ నవ్వు, ఆడ వాళ్లు నవ్వే ఆ నవ్వును భరించలేక పోయాను!

'ఆ ఫోటో నేనే!' అన్నారాయన.

నాకొక అనుమానం కలిగింది ఆయన మాటలు విని! ఒకవేళ 'వారు' ఒక గొప్ప నటుడు కావచ్చు. స్త్రీ వేషంలో ఆ ఫోటో తీసుకునుండవచ్చు. తను కొత్తగా భార్యతో మాట్లాడుతున్నప్పుడు ఆమెను 'తమాషా' చెయ్యడానికి యిలా కంఠం మార్చుకుని నటిస్తున్నారేమో అనుకున్నాను.

కుర్చీలో కూర్చున్న ఆయన పిలిచారు: 'నీలా! ఇలా దగ్గరకు రా!'

వెళ్ళాను. కుర్చీ ఎదురుగా బల్లమీద ఒక పెద్ద నిలువుటద్దం వుంది. బల్లమీద రకరకాల సెంటు బాటిల్స్, స్నో డబ్బాలు, హెయిర్‌పిన్నులు, వాసన తైలాలు వగైరా వస్తువులు వున్నాయి! ఆడదాని మేకప్ రూంలా వున్నదిఆయన గది!

వారు తల దువ్వుకుంటున్నారు. 'నీలా! ఈ 'హెర్ పిన్ను' సరిగా పెట్టు, చూద్దాం' అన్నారాయన.

నేను సంతోషంగా ఆయన చెప్పినట్టు చేశాను. ఆయన నాకు ఏదో గొప్ప 'నటన' ప్రదర్శించనున్నారని భావించాను. ఆ కళలో ఆయన నేర్పరితనాన్ని చూడాలని ఉబలాట పడ్డాను.

ఎంతో నాజూకుగా తల దువ్వుకున్నారు. తర్వాత ఉడుకులాం రాసుకున్నారు. తర్వాత గంధం పూసుకున్నారు.

ఆయన స్త్రీ వేషాన్ని చూడాలన్న ఆరాటం ఎక్కువైంది. అంతలో 'నీలా!' అన్న అత్తగారి కంఠం వినిపించగానే నేను వెళ్లిపోయాను గదినించి.

ఆ రాత్రి బాగా నిద్రపట్టింది. 'ఆయన' కళామేధస్సును చూసేలోగా పెనకంలో పుడక లాగావచ్చిన మా అత్తగార్ని లోలోపల తిట్టు కున్నాను. మర్నాటిరోజు నేను లేచినపుడు చాలా ప్రొద్దుపోయింది. కళ్ళుతెరిచేసరికి 'వారి' గదినుంచి ఏవో కేకలు వినిపించాయి!

## సుఖజీవితం

మావారికీ అత్తగారికీ ఏదో ఘర్షణ జరుగుతోంది.

అత్తగారు వుచ్ఛస్థాయిలో అరుస్తోంది! 'ఓరి పాపాత్ముడా! నన్నెందుకిలా క్షోభ పెడ్తావురా! దేవుడిదయవల్ల కోడలింకా మేలుకోలేదు! ఏమ్! ఏమిట్రా యీ పిచ్చి పనులు? ఆ చీరను యిలా యివ్వరా! ఆ చీరనిచ్చేసి ముందువెళ్ళి మొహానికి పూసుకున్న పసుపుని కడుక్కో...!'

చీరా...? పసుపు...!! నాకు అయోమయంగా వుండింది. వారిగది గోడచాటుగా నిల్చుని విన్నాను.

'వీల్లేదమ్మా...! నేను ఇవాళ చీర నే కట్టుకుంటాను. నీలకు నేను చీర కట్టుకోవడమంటే ఎంతో సంతోషం!'

'ఓరి కంఠ! నీలకు తెలిసిపోయిందా ఇదంతా?'

'అమ్మా...! నాకు చాలా కోపం వస్తోంది! మర్యాదగా ఆ చీరనూ గాజుల్నీ యిస్తావా లేదా?'

నా బుర్ర వేడెక్కింది. ఏమిటీ నాటకం? తలుపుసందులోనుంచి చూశాను.

అత్తగారి చేతుల్లో గాజులూ, చీరా వున్నాయి! 'వారు' మొహానికి సుమంగళికి మల్లే పసుపును దిట్టంగా పూసుకుని, ఆచీర, గాజుల్ని యివ్వమని హడావడి చేస్తున్నారు. అత్తయ్యే నెగ్గింది. ఆయన్ని పక్కకు నెట్టేసి చీరను, గాజులనూ అల మారిలో పెట్టి తాళంవేసి లోపలికి వెళ్ళిపోయింది.

నాకీ సంఘటన అయోమయంగా తోచింది. నా గదిలోకి వెళ్ళి మళ్ళీ పడుకున్నాను.

ఎవరో దగ్గిరకొచ్చిన అలికిడివిని కళ్ళు తెరిచాను. వచ్చిందెవరో కాదు! 'వారే!' మెల్లగా పిల్లిలా నడిచివెళ్ళి నా బీరువాలో నుంచి ఒక 'బ్రేజియరు', రవిక, చీర, మూడింటినీ చుట్టుకుని బయటకు నడిచారు! అదే సమయంలో అత్తగారు గదిలో కొచ్చింది.

'అదుగో! మళ్ళీ అల్లరా? యివ్వరా అవన్నీ యిలా యివ్వు!'

'వీల్లేదు! వీల్లేదంటే వీల్లేదు!' అరిచారు ఆయన.

అప్పుడే మేల్కొంటున్నట్లు లేచి కూర్చున్నాను. నేను లేవడం చూసి ఆయన 'నీలా! ఇటు చూడు, నేను చీర కట్టుకుంటానంటే అమ్మ వారిస్తోంది! నాకు సిగ్గేస్తోంది!' అన్నారు.

అత్తగారి కోపం హద్దులు దాటింది. ఆయన చేతుల్లోని బట్టలను లాగి పార వేసింది. ఆయన్ని చర చర లాక్కువెళ్ళి పక్కగదిలో బంధించేసింది. కొంతసేపు ఆయన అరిచారు. తర్వాత ఆగిపోయారు.

అత్తగారు నా మొహం చూడ్డానికి సిగ్గుపడింది కాబోలు! ఏదో పనుల్లో వున్నట్టు నటించింది.

నా మనసు ఆందోళన పడసాగింది. నిజాన్ని గ్రహించాలని ఆవిడ దగ్గరకు వెళ్ళాను.

'అత్తయ్యా! ఏమిటిదంతా?' అడిగాను.

ఆవిడ కాస్త తటపటాయించింది. ఏవేవో సాకులు చెప్పడానికి ప్రయత్నించింది. నేను వొదల్లేదు. ఆవిడ అన్నది. 'నీలా! వాడికి యిది ఒక వెర్రి—ఎప్పుడయినా ఇలా ఆడదానివేషం వెయ్యాలని గోలపెడ్తాడు.'

'ఆ ఫోటో! ఆడదాని వేషంలోనా?'

'వాడిదే!' అంది ముక్తసరిగా!

నాకు నరనాడులూ జారిపోతున్నట్టు అనిపించింది. ఒకవేళ 'ఆయనకు పిచ్చి కాబోలు?' అన్న అనుమానం నన్ను వేధించ సాగింది. 'అదెట్లా సంభవం? పెళ్ళి సందర్భంలో ఎంతో నాజూకుగా నడుచుకున్నారే?' అన్న తలంపు మరో వైపు! ఏమీ తోచక సతమతపడ్డాను.

కాని నా అనుమానం రెండు రోజుల్లో తీరిపోయింది. ఆరోజు ఆలయానికి అత్తగారు వెళ్ళినతర్వాత 'ఆయన్ని' సమీపించాను!

అప్పుడే నాకు నిజం స్ఫురించింది. అయ్యో! 'ఆయన' కాదు—'అతను' కాదు—మగవాడే కాదు—ఆడదీ కాదు—'వారు' అని నేను భావించిందీ, పూజించిందీ అంతా ఒక 'అది'—అంటే అది—పేడి—నపుంసకుడు!!!

పిడుగు పడినట్టయింది. చిరునవ్వులు చిందిన నా జీవితం, పరవళ్ళు తొక్కిన నా యౌవ్వనం ఒక్కసారిగా శూన్యంలోకి దిగజారిపోయింది. కళ్ళలోనుంచి అశ్రువులు ధారలుగా కారాయి!

## కావలెను

భోపాల్ BHOPAL (మధ్య ప్రదేశ్) లో ఆంధ్ర సచిత్ర వార పత్రిక, భారతిలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ ఏజెంటు కావలెను.

మేనేజరు

ఆంధ్రపత్రిక




ఉచితము : ఉచితము!!!

## తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మొండుగోజాలు వాడినంతనే మచ్చల నేమిపుదనం, ఆపైన కొన్నిరోజులలో పూర్తిగ బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇప్పించును నకిలుకు చూచి మోసపోకండి.

Bengal Ayurved Bhawan (S)
P. O. Katri Sarai, (Gaya) India


# సుఖజీవితం

ఆ యేదుపుతో పాటు అత్తగారిమీద చెప్పలేని కోపం వచ్చింది. పేడిని కన్నది చాలక, కుట్రచేసి నా బ్రతుకును నాశనం చేసింది. అందుకే కాబోలు 'వాళ్ని'—కాదు—దానిని మా నాన్నగారిముందు అసలు మాట్లాడనివ్వలేదు. అందుకే కాబోలు పెళ్లి సమయంలో 'అల్లుడికి ఆటే అడం బరాలు వద్దని' అప్పుడపుడు చెప్పింది!

రోషం, అవమానం నాలో తుఫాన్ని రేపింది.

'రాక్షసీ! నా జీవితాన్ని సర్వనాశనం చేశావేమే!?', అరిచాను ఆవిడ రాగానే!

తృళ్ళిపడింది ఆమె!

'అమ్మాయ్! నెమ్మదిగా మాట్లాడు! అసలు ఏం జరిగింది?'

శాంతంగా వచ్చిన ఆమె మాటలు నాకోపాన్ని యింకా రెచ్చగొట్టాయి.

'ఛండాలి! 'పేడి'కి పెళ్ళిచేసి తమాషా చూడాలనుకున్నావా? పేడిని కన్నది చాలక పెళ్ళి కూడా చేసి 'ముచ్చట' చూడాలనుకున్నావా? పాపిష్టిదానా, నన్ను సర్వనాశనం చేశావే?'

ఆమె దిగ్భ్రాంతి చెందింది. 'నిజంగానా? ఎప్పుడైనా చీర కట్టుకుంటే...పేడిగా మారిపోతాడా?...లేదు...'

'అవు...ఆంతటితో అవు...'వాడు' అనకు...అది...అది...'

దుఃఖాన్ని ఆపుకోలేక మంచంమీద వాలాను. ఇల్లంతా శ్మశానంలా కనిపించింది. హృదయంలో ఆగని తుఫాను చెలరేగింది.

నాయీ దుస్థితికి కారకులెవరు? సగర్వంగా నేను నిర్మించుకున్న 'గాలి' మేడలు—అహంకారంతో నిర్చిన పునాది—నిలువునా కూలిపోవడానికి కారణం ఏమిటి?

'అందమైన వరుణ్ణి కోరుకోవడం జరిగితే—దానికి దైవం విధించిన శిక్ష యింత ఘోరంగా ఉండాలా??

ఎవరో నా వీపుమీద తట్టారు. ఉలిక్కిపడి కళ్ళు తెరిచాను. అత్తయ్య!!

'నీలా' అన్నది నెమ్మదిగా.

నాకిప్పుడు కోపంరాలేదు. భరించలేని హృద్భారంతో వెర్రిగా శూన్యంలోకిచూశాను.

'నీలా...! నేను అనుకోనేలేదు! నిజంగా వెర్రిబాగులవాడనుకున్నాను! చిన్నతనంలోనే వాళ్ళనాన్నగారు పోయారు, నేను అంచేత వాణ్ణి చాలాచాలా గారాబంగా పెంచాను. ఆరోజుల్లో వాడికి జడవేసి ఒకఅమ్మాయిలా అలంకరించి చూడ్డంలో నాకొక తృప్తి కలిగేది. అంచేతే వాడు ఆటే చదువుకోలేదు; గడపదాటి బయటకు వెళ్ళలేదు. వయసొచ్చిన తర్వాతకూడా అప్పుడప్పుడు చీర కట్టుకోవాలని గోల పెట్టేవాడు. నేనూ అడ్డుచెప్పేదాన్నికాను. వాడివద్దవున్న గాజులు, కమ్మలు వగైరాలన్నీ నేనేకొనిచ్చాను. ఇవన్నీ ఒకానొకరోజు రానున్న నాకోడలికు వుపయోగిస్తాయనుకున్నాను. నీలా ...! కొడుక్కి పెళ్ళిచేసి చూడాలనుకున్నానుగాని, ఆ ఆశ యిలా పరిణమిస్తుందనుకోలేదు. నీలా...! నేను నిర్దోషిని. అబ్బాయి సంగతి 'ఇది' అని నాకు తెలియదుతల్లీ...తెలియదు.'

ఆవిడ ఒక్కో వూపిరితో చెపుతోంది—తెలిసిచేసిన తప్పుకాదది! ఆమె తప్పేముంది? కాని...కాని...నా బ్రతుకు ఏంకావాలి?

ఆమె మళ్ళీ అంది: 'వాణ్ణి మీ పెద్దల ముందు మాట్లాడనివ్వకపోవటానికి కారణం కూడా ఇదే—అతనిమాటలువింటే ఆ కంఠం వింటే—పెళ్లికి అంగీకరించరేమోనని! కాని నీలా...! నేను వూహించనేలేదమ్మా! నీ జీవితాన్ని యిలా చెయ్యటంవల్ల నాకేం లాభం...?'

ముసలావిడ 'లబోదిబో' మని కొట్టుకుంది; ఏడ్చింది! నాకు జాలేసింది.

ఆరాత్రికే ఆమెకు తీవ్రమయిన జ్వరం వచ్చింది. ఏవేవో మాట్లాడుతోంది జ్వర తీవ్రంలో!

తన పొరపాటు క్షమించమన్నది.

ఇనప్పెట్టె తాళాలు నాకిచ్చింది.

రెండురోజుల్లోనే ఆమె శాశ్వతంగా కన్ను మూసింది. ఆచావుని మా నాన్నగార్కికూడా తెలుపలేదు. అంతిమక్రియలన్నీ రాత్రికి రాత్రే ముగింపజేశాను. నేనూ 'అది' కలిసి 'భార్యాభర్తలుగా' నిల్చి అన్నీ ముగించాం.

ఇప్పుడింట్లో మేమిద్దరమే! ఆ పెద్ద భవనం నా వశం; ఇనప్పెట్టె తాళాలు నా వశం. డబ్బుతో కులకొచ్చు; కాని డబ్బు భర్తవుతుందా?

కాదన్నవిషయాన్ని ఎవరొప్పుకుంటారు? నాకు 'భర్త' లేడు; నా పెళ్ళి వొక బొమ్మలాట! నాకింకా కన్యాత్వం పోలేదంటే—ఎలా ఎలా అనగలను? — వింటే నవ్వుతారు!

మెళ్ళోవున్న తాళి—దీనికి అర్థం?

నాన్నగారివద్దకు వెళ్తే? కాని ఏం లాభం? ఆయనేం చెయ్యగలడు? ధర్మరీత్యా, చట్టరీత్యా నాకింకా 'అసలు' పెళ్ళి కాలేదంటే—ఆయనకీ విషయం చెప్పడమెట్లా?

ఆయింటినీ, బీరువాలనీ, నగలనీ, డబ్బునీ చూశాను. ఒక్క తీర్మానానికి వచ్చాను. ఈ సిగ్గుచేటుని అందరికీ చెప్పి 'డమారం' వాయించేబదులు జీవితాన్నే ఒక 'నటన'గా గడపాలనుకున్నాను. 'దాన్ని' అలాగే దాని యిష్టానికి వదిలేసి నేను వూళ్ళోని అమ్మాయిలతో తిరగడం మొదలెట్టాను.

'ఆధునిక మహిళామండలి'లో చేరాను. తీవిగా ముస్తాబయి ఆ సంఘం తరఫున మహిళల అభ్యుదయానికి పాటుపడసాగాను. పైకి ఎంత నిండుగా కన్పించినా లోలోపల దిగులుగానే వుండేది. నా దాంపత్య జీవిత నిజస్వరూపాన్ని సమాజం పసిగడ్తే, నా సాంఘిక విలువలు అడుగంటిపోతున్నట్లు భయం వేసింది. భార్యాభర్తలెవరైనా కంటబడితే నా మనస్సు ఉసూరుమనేది! చిన్న పిల్లల్ని చూస్తే తాపం! అన్నిటికన్నా ఎక్కువ బెంగతో,' నా గర్వానికి కారణమైన నా అందం దిగజారిపోతోంది. ఏరోజుకైనా నాయీ నటన కంపించిపోక తప్పదు.

ఆరోజు రానేవచ్చింది; నా జీవితాన్ని నిరయించే ఆరోజు!

ఆరోజు నా ఫ్రెండ్ సీత వచ్చింది. నా స్నేహితురాళ్ళెవర్నీ రానివ్వను. ఒకవేళ ఎవరైనా వస్తే కూడా 'వార్ని'—కాదు—'దాన్ని' బయటకు రాకుండా జాగ్రత్త పడ్తాను. అనుకోకుండా సీత రావడంతో నేనేం చెయ్య లేకపోయాను.

కాసేపు లోకాభిరామాయణం ముచ్చటించినతర్వాత, సీత కొంటెకళ్ళు 'అదీ' నేనూ కలిసి తీసుకున్న పెళ్ళి ఫోటోమీద కేంద్రీకృతమయినై. 'సరైనజోడు! ఏమే నీనా! ఇంత సుందరుడైన భర్తను వదిలి ఒంటరిగా సంఘసేవలో మునుకోవటానికి నీకెలా మనసొచ్చిందే!' అడిగిందిసీత!

నా మనసు చివుక్కుమన్నది. ఆవిడ వదల్లేదు! 'అది సరేగాని నిన్ను వదిలి ఆయనెలా వుండగలుగుతున్నాడు? ఇంతటి పరిమళాన్ని వెదజల్లేపువ్వన్ని, మరెవరైనా వాసన చూస్తారేమోనన్న భయం. ఆయనకు


# ఉచితము!

## అమూల్ బేబీ పుస్తకము

అమూల్ బేబీ పుస్తకము ఇప్పుడు ఉచితంగా తల్లులకు ఇవ్వబడుతుంది. గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త, ప్రసవము, తల్లి పాలు, ఇతర ఆహారములు. మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట. పిల్లవాని దినచర్య. పిల్లవాని అభివృద్ధి. జబ్బులను అరికట్టుట. ప్రథమ చికిత్స. పసితనమందలి సాధారణ రోగములు మరియు జబ్బుతో నున్న పిల్లవాని యొక్క సంరక్షణను గురించి వాస్తవికమైన అధ్యాయములు గల ఈ 48 పేజీల పుస్తకము సులభశైలిలో అగ్రగణ్యుడైన ఒక స్పెషలిస్టుచే వ్రాయబడినది.

ఈ క్రింది కూపన్‌ను నింపి
పోస్ట్ బ్యాగ్ 10124,
బొంబాయి-1కు,
ఖర్చుల నిమిత్తమై
50 పైసల స్టాంపులతో పంపండి.



పోస్టు బ్యాగ్ 10124కు, బొంబాయి-1
తెలుగులో వ్రాయబడిన అమూల్ బేబీ పుస్తకము యొక్క ప్రతిని ఉచితంగా నాకు పంపండి

స్పష్టమైన పెద్ద అక్షరములలో పేరు మరియు ఎడ్రెస్

- TL 104

TEL

కలుగదా?'

లేని నవ్వును తెచ్చిపెట్టుకుని, 'ఆయన ఒక బుక్‌వర్మ్' అన్నాను.

'సరేలేవోయ్! ఆయన అలా వుంటే యీ 'వర్మ్'ను యింకెవరైనా దోచుకుపోగలరు' అని కొంటెగా నా బుగ్గను తాకింది.

అంతలో ఎవరో వెనుక తలుపు తెరిచిన శబ్దం! సీత తిరిగిచూసి, 'నీకోసంఎవరో...' అన్నది.

నేను తిరిగి చూశాను—'అది'!

చీరతో, మొహానికి స్నో పవుడరు వేసికొని, చేతులకు గాజులు తొడుక్కుని తలమీద పువ్వులతో...అది...!

పట్టరానికోపంతో లేచివెళ్ళి 'దాన్ని' చరచరలాక్కెళ్ళి దానిగదిలోకినెట్టి, కోపంతో 'ఓసీ శనీశ్వరా. నీవు యిపుడెందుకువచ్చావ్? నీ నాటకాన్ని యిప్పుడే ప్రదర్శించాలా?' అని అరిచాను.

'నీలా...' అని ఏవేవో చెప్పడానికి నోరు తెరిచేలోగా, 'షటప్' అని దాని గదితలుపులు మూసి వచ్చాను.

అయోమయంతో వున్న సీతవద్దకువచ్చి నవ్వుతూ, 'అది ఓపిచ్చిది!' అన్నాను.

'అలాగా! నేనెవరో గొప్పింటి పిల్లను కున్నా...! చాలాబాగా డ్రెస్ చేసుకున్నది కదూ?' అంటూ లేచింది సీత.

వెళ్తూ సీత అంది: 'నీలా...! రేపు మావారితో సినిమాకెళ్తున్నా... నువ్వుకూడా మీవారితో రావాలి...ష్యూర్‌గా వస్తావా?'

నేను తల వూపాను. భర్తతో సినిమాకి? నాకెక్కడ భర్త? భర్తంటూ

# సుఖజీవితం

ఒక్కడుంటేకదా, ఆయన నా అందంచూసి మైమఱచి నన్ను తనలో ఐక్యం చేసుకోవటానికి?! నాకు భర్తలేడుగా?!

నిలువుటద్దంలో, తరగిపోతోన్న నా అందాన్ని చూశాను—నా అందం, యౌవ్వనం హొంపులు—అన్నీ వ్యర్థం కావాలి? ఎందుకీ అబద్దపు బ్రతుకు బ్రతకాలి?

దీర్ఘంగా ఆలోచించాను. చివరకు క్రూరమైన ఒక్క ఆలోచన తట్టింది. అవును., ఒక్కటే మార్గం...'దాన్ని' తొలగించాలి! కాకపోతే నేను తొలగిపోవాలి! బజారికి వెళ్ళి విషం కొనుక్కుని వచ్చాను.

హత్య! నేను హత్య చెయ్యాలని నిశ్చయించుకున్నాను.

ఈ భయంకర విషంతో 'దాన్ని' హతమార్చాలి! చీకటి పడుతోంది. నా మేను వొణకసాగింది!

ఇంకో ఆలోచన తట్టింది. ఈ ఆఖరి క్షణాల్లోనైనా 'దాన్ని' కాస్త సంతోషపెడదామనిపించింది! దానివద్దకు వెళ్ళి లాలనగా మాట్లాడసాగాను.

'అది ఉప్పొంగిపోయింది. నేను ఆయింటికి వచ్చినప్పట్నుంచి 'దాని'తో అలా ఎప్పుడూ మాట్లాడలేదు. 'దాని'మీద వున్న అసూయతోనే నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ఉన్నట్టుండి నా యీ 'ప్రేమ'కు అది ఉక్కిరి బిక్కిరైపోయింది.

అది అంది: 'నీలా...! నువ్వు రుక్మిణీ నాట్యం చూడలేదు కదూ? నేను ఆడతాను! నువ్వెప్పుడూ కోపంగా వుంటావ్! కాకపోతే నీకెప్పుడో అది చూపించేవాణ్ని' అంది.

'ఆడండి! చూస్తాను'

వెనువెంటనే అది లోపలికెళ్ళి కొంతసేపట్లో భరతనాట్యానికి కావలసిన సకల అలంకారములతో వచ్చింది. ముక్కుపుడకలు, కమ్మలు, వాల్జడ, కాళ్ళకు గజ్జలు—ఎంతో ముచ్చటగా డ్రెస్ చేసుకున్నది.

నాట్యం ప్రారంభించింది.

'కళ్ళు కైపెక్కెనువే—ఓ చిలుక—

కన్నయ్యను చూడంగనే'

పాటకు తగ్గ భావమును బ్రహ్మాండముగా అభినయం చేసింది.

నేను ఆశ్చర్యపోయాను. ఆ పరిస్థితిలో, ఆడదాని దుస్తుల్లో, నాట్యం చేస్తున్న 'దాన్ని' చూసి వాళ్ళెవ్వరూ దాన్ని అందమైన 'పేడి' అనుకోరు! చక్కటి అందచందాలుగల 'సుందరి' అని అపోహపడ్తారు. ఏ మొగాణ్ణైనా ఆకర్షించగల అందం! దేనికీ పనికిరాని 'దీని'కి కూడా ఇంత అందం వుంది. దీన్నెందుకు హతమార్చాలి? లోకంలో ప్రయోజనంలేని 'అందాలు' ఎన్నో వున్నై! 'ఇది'కూడా వుంటేవుండని! దానివల్ల నా బ్రతుకు పాడవుతున్నది—అంటే నేనే జారుకోవచ్చుగా?

అలసిపోయి నాట్యాన్ని ఆపింది. 'విషం' కలిపి టేబులు మీదవుంచిన పాలగ్లాసుని ఆశతో అందుకోబోయింది. నేను తటాలున ఆ గ్లాసుని అందుకుని కిటికీనుంచి బయటకు విసిరిపారేశాను.

'అందులో ఏదో పడ్డది! వేరే పాలు తాగుదాం' అన్నాను.

వేరే పాలు తెచ్చియిచ్చాను. గబగబతాగేసి పడుకుంది.

నా నిశ్చయానికి తిరుగులేదు. కాసేపాగి 'తాళి'ని మెళ్ళోనుంచితీసి బీరువాలో పెట్టి, 'దాన్ని'లేపి అన్ని వస్తువులనూ జాగ్రత్తగా చూసుకోమనిచెప్పి తాళం చెవుల్ని దానికిచ్చి బయలుదేరాను. ఏమైనాసరే! వాన్నదగ్గరకు వెళ్ళిపోవాలి!

ఏరికోరి చేసుకున్న భర్తతో దాంపత్యానుబంధాన్ని చవిచూడాలని వచ్చాను. ఏసుఖానికి నోచుకోకుండా తీరని బాధను అనుభవిస్తూ తిరిగి పుట్టింటికి వెళ్తున్నాను. నా సుఖజీవితాన్నివింటే మీకళ్ళు అశ్రుపూరితమైపోతున్నాయి కదూ? ●


కేశవర్ధిని

షాంపూ

(రోజ్ మరియు శాండల్)

మీ కేశములను పరిశుభ్రంగా, పరిమళంగా ఉంచుతుంది.

తయారుచేయువారు:

కేశవర్ధిని ప్రాడక్ట్స్,

మద్రాసు - 14.



GP 3